మెట్టప్రాంతాలకు నీటిసప్లయి

అమెరికాలో అద్భుతమైన సాగు పద్ధతులు



కాంటినంటల్ డివైడ్ అనే సర్వతోపంక్తులలో తొలిచిన 13 మైళ్ల సొరంగము ఈ సొరంగములో నుంచి తొలిచినదంతా సల్లరాయి. ఈ సొరంగానికి సిమెంటు కాంక్రీటుతో తాపటముచేసిన తరువాత యింపలో నీరుప్రవహిస్తుంది.



పదమూడు మైళ్ల కొండ సొరంగములోనుంచి ప్రవహించే జలానికోసము ఏర్పాటు చేసిన జలాశయ డాము. ఇటువంటి డాములు కట్టడమువల్ల జలాశయములు తయారు అవుతవి. ఆయా జలాశయాలలో నీరు పంటసాగుకు ఉపయోగించుకుంది.

పెట్టప్రదేశాలకు నీరు సరఫరా చేయడము ప్రతిదేశములోనూ ఒక పెద్దసమస్య. నీరే ఉంటే ఎంతో ప్రదేశము సాగు అవుతుంది; ఎన్నిరకాల పయిర్లనో పండించవచ్చును. అంతే కాదు. బాగా ఎత్తయిన ప్రదేశమునుంచి నీరు ప్రవహింపజేస్తే హైడ్రో ఎలెక్ట్రిసిటి (జలపాతంవల్ల విద్యుత్ప్రసారం) కూడా లభ్యమవుతుంది.

అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ఈశాన్యభాగాన కొలరడోబిగ్ థాంప్సన్ ప్రాజెక్టు పెట్టప్రదేశాలలోని నీటికొరతను తొలగించుటకు కట్టిన పెద్దప్రాజెక్టు. కొలరడో ప్రాంతము అంతా కొండలతోనూ తిప్పలతోనూ ఉంది. అక్కడ ఈప్రాజెక్టుకట్టినందువల్ల ఎంతోభూమి సస్యశ్యామలము అయింది. ఇది కేవలము ఎండనీర్ల ప్రయోజకత్వమువల్ల జరిగింది. ఆ కొండల పంక్తులకు పడమటివైపున పడేవర్షజలాన్ని వృథాపోనీయకుండా కొండలలో సొరంగముచేసి నీరు అంతా ఒక జలాశయములోకి రాబట్టి అక్కడినుంచి 6000 కమతాలకు పైగా నీరు సరఫరా చేయడమేకాకుండా జనోపయోగానికిన్నీ హైడ్రో ఎలెక్ట్రిసిటికిన్నీ ఉపయోగపడ్డది. ఇందువల్ల అన్ని విధాలా ఆదాయము అభివృద్ధిఅయింది.

అమెరికాలో కనడాదేశము మొదలుకొని మెక్సికోదేశము వరకున్నూ పర్వతపంక్తులున్నవి. సముద్రమట్టము నుంచి అవి 2,3 మైళ్ల యెత్తున ఉంటవి. 600 మొదలు 1000 మైళ్ల పొడుగున దారికి అతి అడ్డముగా ఉన్నవి.

ఆపర్వతపంక్తులనుంచి వాననీరు అంతా తూర్పుకు పడమరకు వృథాగా పోవడము అయిపోయింది. ఆకొండల పంక్తులనే "కాంటినెంటల్ డివైడ్" అంటారు. ఆపర్వతశిఖరాలు మేఘాలను అటూ ఇటూ పోకుండాచేసి వేస్తవి. ఆ మేఘాలు అక్కడనే ఆకొండల ప్రాంతాలలోనే వానకురుస్తవి. ఒక్క ఎండాకాలములో తప్ప తక్కినఅన్నికాలములలోనూ ఆమేఘాలుగడ్డకట్టుకొనిపోయి ఉంటవి. ఇందువల్ల ఆ పర్వతపంక్తులకు తూర్పున 400 మొదలు 500 మైళ్ల వరకున్నూ వాన చాలా తక్కువగా కురుస్తూ ఉంటుంది. సంవత్సరము మొత్తము మీద 5 అంగుళాలు లగాయతు 25 అంగుళాల వానకన్నా ఎక్కువ కురిసి ఎరగదు.

నీటితో సాగుచేసేట్లయితే ఆ భూములలో ఏ పయిరు అయినా ఇనుమిక్కిలి అవుతుంది. అతివృష్టి సంవత్సరాలలో అక్కడపంట అపారముగా అవుతుంది. 1880 లగాయతు 1910 వరకున్నూ లక్షలాది యకరాలు సాగుచేసే రైతులందరికిన్నీ నీటి ఎద్దడి పెద్ద సమస్య అయిపోయింది. వానలు కురిసిన సంవత్సరము ఇబ్బడిముబ్బడిగా పండుతుంది. ఏమయితేనేమి రైతులు బాగుపడలేదు సరేకదా జీవితము నెల్లదీయడమే కష్టము అయిపోయింది. ప్రాణాధారమయిన నీటిని పొలాల్లో ప్రవహించేట్లు అయినా చేయవలెను - లేదా అక్కడనుంచిలేచి అయినా పోవలెను.

చెరువులు

కొండలకు దగ్గిరలో పొలాలుఉన్న రైతులందరూ వారివారి పొలాలలో సాగుకు చిన్న చిన్న చెరువులు తవ్వించినారు. కాని పయిరుకు నీరుకావలసిన తరుణములో ఆ చెరువులు వట్టిపోయేవి. అనావృష్టి సంవత్సరాలలో ఆ చెరువులవల్ల ఏమాత్రమున్నూ ప్రయోజనము లేకుండా పోయింది. అయితే ఆపర్వత పంక్తులకు తూర్పువైపున నీరులేకుండా వట్టిపోకూడా ఉంటే పడమటివైపున కావలసినంత నీరు ఉంది. ఆనీరు ఇటు తూర్పువైపుకు రావడానికి కొండలు అడ్డము. పడమటివైపున నీరు మరీఎక్కువయితే ఫసిఫిక్ సముద్రములోకి పోతుంది.

ఆకొండలలోనే చెరువులువేసి నీటిని ఆకట్టి కాలవలుతీసి తమ పొలాలకు ఉపయోగించుకోడానికి రైతులు ప్రయత్నము చేసినారు. కాని అందుకు ఖర్చు ఎక్కువయింది. ప్రతివారికి సాధ్యముకాకపోయింది. పయిగా కాలవల విషయములో ఎన్నో చిక్కులున్నూ వచ్చినవి.

చిట్టచివరకు ఆ ప్రాంతపు రైతులు 6400 మంది బయలుదేరిపోయి అమెరికా సంయుక్తరాష్ట్ర క్షేత్రోద్ధారక సంఘము వారిని ఏదయినా ప్రాజెక్టు కట్టి నీటి నిసరఫరా చేయడానికి వీలు అవుతుందా అని అడిగినారు. క్షేత్రోద్ధారక ఎంజనీర్లు ప్రాజెక్టుకు ఒక పథకము కుదుర్చినారు. అందుకు అయ్యే ఖర్చులను రైతులు నలభై సంవత్సరాలమీద భరించవచ్చునన్నారు.

1938 సంవత్సరములో ప్రాజెక్టు పని ప్రారంభించినారు. ముప్పయి పెద్ద కట్టడములతో ప్రాజెక్టుపూర్తి అవుతుంది. అందుకు 50,000,000 డాలర్లు ఖర్చు అవుతుందని అంచనా వేసినారు. అందులో సగము ఘనతము రైతులు భరించవలెను. మిగతా సగమూ ఆ ప్రాజెక్టువల్ల తయారు అయ్యే హైడ్రో ఎలెక్ట్రిసిటివల్ల వస్తుంది.

ఈ ప్రాజెక్టువల్ల 6400 మంది రైతులు నీటిని 6,5000 యకరాలకు సాగుకు విని యోగించుకొంటారు. వారికి సాలీనా 310,000 యకరము అడుగులనీరు వస్తుంది. అంటే సాలుకు 24 అంగుళాల వాన కురిస్తే ఎంత నీరు పయిరుకు ఉంటుందో అంత నీరు అన్నమాట. సాలీనా 25 అంగుళాలవాననీరున్నూ ప్రాజెక్టువల్ల 24 అంగుళాలనీరున్నూ మొత్తము సంవత్సరానికి యకరానికి 49 అంగుళాల నీరు పయిరుకు సరఫరా అవుతుంది.

ఆ కొండల పంక్తులలో ఒక పెద్ద సొరంగము చేసి అందులోనుంచి పడమటివైపునుంచి తూర్పు వైపుకు నీరు ప్రవహించేట్లు చేయడమే ఆ ప్రాజెక్టులో పెద్దపని. కొండను తొలిచి చేసే ఆ సొరంగము పొడుగు పదమూడు మైళ్లు. ఈ సొరంగం పని 1940 సంవత్సరము ఆరంభించినారు. యుద్ధమునుంచి 1942 డిసెంబరు మాసములో పని ఆగిపోయింది. తిరిగి 1943 సెప్టెంబరులో పని మొదలు పెట్టినారు. 1944 జూన్ మాసముతో సొరంగము పని పూర్తిఅయింది. ఈ సొరంగము అంతా పూర్తి చేయడానికి 1058 రోజులు పట్టింది.

పెద్ద సొరంగము

ఇంత పెద్ద సొరంగము మరొకటిలేదు. దీనికి కొలరడోబిడ్ థాంప్సన్ ప్రాజెక్టు అని నామకరణము చేసినారు. కొలరడో ప్రాంతములో థాంప్సన్ అనే ఆయన సెనెటరు. ఆయన కృషివల్ల ఈ ప్రాజెక్టు తలపెట్టినారు. అందువల్ల దీనికి ఆయన పేరు పెట్టినారు. ఇటలీలో ఆల్ప్ పర్వతాలలో ఉన్న సొరంగము 12-5 మయిళ్లు పొడుగు. ఇంకా ఇంతకన్నా పెద్ద సొరంగాలు ఈ ప్రపంచములో లేకపోలేదు. అయితే ఆ సొరంగాలు అన్నీ తుండెములు తుండెములుగా ఉన్నవి. ఈ చివరనుంచి ఆ చివరకు ఒక్క గొట్టములాగా పదమూడు మయిళ్ల పొడుగున్న సొరంగము ఇది ఒక్కటే. దీని డయామిటరు (వ్యాసము) పన్నెండు అడుగులు. సిమెంటు కాంక్రీటుతో తాపటముచేసిన తరువాత తొమ్మిది అడుగుల తొమ్మిది అంగుళములయింది. ఈ సొరంగములోనుంచి సెకండుకు 550 ఘనపు టడుగులనీరు ప్రవహిస్తుంది.

ఈ సొరంగము తొలచడానికి 1240 టన్నుల డైనమైటు (సుందుసుందు)ను ఉపయోగించవలసి వచ్చింది.

310000 ఘన గజముల సల్లరాయిని పనులగొట్టి బయటికి లాగివేసినారు. ఈ సొరంగముపని పూర్తిఅయ్యేసరికి మనిషి ఒకటికి 1800,000 గంటలు పనిచేసినట్లు తెలుస్తూఉంది.

ఈ ప్రాజెక్టులో ఇంకొకటి కూడా చాలా ముఖ్యము అయింది. పడమటివైపున కొండలలో ఒక డాము కట్టినారు. అందునుంచి విద్యుచ్ఛక్తినికూడా ఉత్పత్తిచేస్తున్నారు. ఈప్రకారముగా చేసినందువల్ల ఆ పర్వతపంక్తుల ఉత్తరభాగపార్శ్వములా నీరు పొసుకు సరఫరా కావడమే కాకుండా విద్యుచ్ఛక్తిన్ని లభ్యము అవుతుంది. ఆ సొరంగానికి పడమటివైపున ఒక పెద్ద జలాశయము వుంది. అది సైర్గికముగా ఏర్పడ్డది. దానిచుట్టూ ఉన్న కొండలమీద మంచు అంతా కరిగి ఆ జలాశయములోకి వస్తూ ఉంటుంది. ఈ జలాశయానికి కింగుగా రెండు డాములు కడుతారు. అట్లాచేసినందువల్ల ఆకొండలలో నీరు కొలరడోనదినుండా సముద్రములోకి వృథాగా పోకుండా నిలచిపోతుంది. డాములు కట్టి లోయట్టములో ఏర్పరచే జలాశయములోనుంచి పైమట్టము జలాశయములోకి నీటిని పంపులనుండా పంపించవచ్చును. ఆ పంపులు అక్కడ ఆ నీటితో పుట్టిన విద్యుచ్ఛక్తితో నడుస్తవి. ఆ నీరు అంతా పైమట్టపు పెద్దజలాశయములోకి వెళ్లనతరువాత సొరంగములోనుంచి క్షేత్రాలకు ప్రవహిస్తుంది. పర్వతపంక్తులకు తూర్పువైపున అనేక జలాశయాలను కడుతారు. ఆ జలాశయాలలోనుంచి పంటపొలాల సాగుకు నీరు సరఫరా అవుతుంది. ఆ జలాశయాలన్నీ నేలమట్టము కన్న 2000 అడుగుల ఎత్తున ఉండడమునుంచి విద్యుచ్ఛక్తిని తయారుచేసే యంత్రాలు నాల్గు అయిదింటిని పెట్టదలచినారు. ఈ యంత్రాలన్నీ సాలీనా గంటకు 700000000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తయారుచేస్తవి. ఈ ఎలెక్ట్రిసిటి పల్లెటూరివారికి బస్తీవారికి ఉపయోగపడుతుంది. గ్రామీణులు గృహోపయోగానికిన్నీ కమతాలకున్నూ ఈ ఎలెక్ట్రిసిటి ఉపయోగపడడమేకాకుండా ఇది అతి చౌకగా దొరుకుతుంది. కాబట్టి ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలున్నూ ఆరంభించదలచినారు.

ఈప్రాజెక్టుకింద బచ్చితముగా 700000, యకరాలు సాగు అవుతుంది. ఇది అమెరికా సంయుక్తరాష్ట్రములో పడమటి భాగాన అత్యంత ఫలప్రదమైన క్షేత్రము కానలను. చెరుకు, ఉర్లగడ్డలు, చిన్న (ఒక రకమైన చిక్కుళ్లు) మొదలైనవి ముఖ్యముగా పయిరు అవుతవి. ఇంకా కూరగాయలు నిలవచేయడానికి, పండ్లు మొదలైనవి కూడా పండించడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు.

ధాన్యము ఆల్ ఫాల్ఫా మొదలయిన పయిర్లున్నూ చేస్తారు. ఈ పయిరులవల్ల ఇక్కడి పశువులు బాగా ఒళ్లు చేస్తవి. కొలరడో ప్రాంతము అసలు గొర్రెలకున్నూ మేకలకున్నూ ప్రపంచాని కంతటికిన్నీ ప్రసిద్ధి కెక్కింది. ఇక్కడ గడ్డిగాదముతోనూ, బీటు మొదలయిన పయిరు సంబంధపు దినుసులతోనున్నూ సాలీనా 1000000 గొర్రె పిల్లలను బలిపించి అమ్ముకొనికి పెడుతూ ఉంటారు. ఇది పశుసంపదకు చేరు పడ్డ ప్రదేశము.

55 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతాన్ని సుభిక్షము చేయవలెనే సంకల్పము యిన్నాళ్లకు కొనసాగింది. 6400 మంది రైతులు 150000 మంది పట్టణ వాసులు ఈ ప్రాజెక్టువల్ల సుఖపడుతారు. అంతే కాదు. సాలీనా 100,000,000 డాలర్ల కిమ్మతుచేసే సేద్యపు ఫలసాయమున్నూ తయారవుతుందని ఆశిస్తున్నారు.

"అప్పగింతలు"

"కేరా"

ఏదో పనిమీద బెజవాడ జిల్లా; పెంటనే తిరిగి రావాలనే ప్రయత్నంలో ఉన్నప్పటికీ కీలుపడింది కాదు. ఎన్నోవిధాల ఆలోచించినా, ఆ రాత్రికి యింటికి రావడానికి సావకాశంలేకపోయింది. హోటల్లో నాలుగు మెతుకులు తిని, యినతలికి వచ్చేసరికి, పళ్లు అంతా నొప్పులుగా అనిపించింది. నీనీమాకి పోజామాకున్నా, నిద్ర పోయినంత సుఖం బాంలో లేదని మనసుకు నాటింది.

రమణయ్యగారు మాకు ఒక విధంగా దూరపు చుట్టరికంలో, బాబాయ్ అవుతాడు. ఎప్పుడు కనిపించినా, క్షేమయింటికి రమ్మని, అలవాటంలో తనకేయిబ్బంది లేదని అనేవాడు. కొన్నాళ్లవరకూ వెళ్లినా...ఆపూరె... వాళ్లయింటికి వెళ్లలేకపోయా. కాని సరిగ్గా ఆసమయంలో, వారి యిల్లు జ్ఞాపకం వచ్చింది. ఆయనకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు. పెద్ద నాడు సంసారం చేస్తూ, కొద్దో, గొప్పో గడిస్తున్నాడు. దర్యాప్తుమీద రమణయ్యగారు మంచి జల్సా పురుషుడనీ, దర్జా జీవితం గడిపే వ్యక్తుల్లో ఒకడనీ తేలింది.

నెమ్మదిగా కాళ్లీడ్చుకుంటూ వాళ్ల యిల్లుచేరుకున్నా. సరిగ్గా ఆ సమయానికే రమణయ్యగారు భోంచేసి, వీధి అరుగు మీద కూర్చునిచుట్టకాల్చుకుంటున్నాడు.

"ఏమండీ బాబాయ్‌గారూ" మాట వినటం తడవుగా "ఎప్పుడురోయ్ రావటం రా. రా కూర్చో, ఏమోవ్, మన శాస్త్రి వచ్చాడు, వడ్డించు..."

తొందరలేదని ఆయన్ని సమాధాన పరిచా. కుశల ప్రశ్నలు ఆయాక భోజనానికి.....పొట్ట తడిమిచూసుకున్నా. నిండుగా ఉంది...మరి అప్పుడే అన్నానుగా...మొగం కొస్తంతచిట్లించి "వద్దు బాబాయ్, కొద్దిగా కాకతగిలింది. మాట్లాడకుండా యీపూటపడుకుంటే... తెల్లవారేసరికి వళ్లు గాలిపటంలా ఉంటుంది."

ఓ పట్టాన వదిలేఘటంకాదు. వేడి పాలు కాయించి త్రాగితేగాని వదిలాడు కాడు. భోజనం, దానికి తోడుపాలు... వళ్లు మా హుషారుగా ఉంది.

పెద్దకొడుకు వచ్చాడు, చిన్న అమ్మాయి వచ్చింది. అందరినీ వరసలవారీగా పలుకరించా...ఎంతో సంతోషపడ్డారు. పిన్ని వచ్చి కాస్తంత పరామర్శచేసింది. పదకొండుదాటినా వదిలేట్టులేదు.

మొగమోటాన్ని కొంచెం పక్కకి నెట్టి అన్నా, "బలేగా ఉంది...నిద్ర పోవాలండీ"

"దానికేం, అబ్బాయి ఆమడతమంచం యిల్లా అరుసుమీదవెయ్యి... గాలికూడా బాగా వేస్తుంది"

సూక్ష్మంలో పక్కతయారయింది. ఇంట్లో ఓమూలనుంచి పిల్లి మ్యావ్‌మంది. అత్తగారు కోడల్ని గట్టిగా పిలిచి అంటోంది "బుజ్జికి అన్నం పెట్టలేదుటే..."

"వేస్తున్నా అత్తా" అంటూ జవాబు.

పెద్ద అబ్బాయిపోయి శయినించాడు. పిల్లలు అంతా కిక్కురుమనకుండా పడుకున్నారు, రమణయ్యగారూ, ఆయన భార్యా, ఎవరో చుట్టాల్ని సరించి మాట్లాడుకొని, యింట్లోకి పోబోయారు. రమణయ్యగారు అన్నాడు "శాస్త్రి... నిద్రపోవోవ్"

మాట్లాడితే మళ్లీ బాతాఖానీ మొదలెడతాడేమో. నిద్రపోయినట్టుగా ఊరుకున్నా. కోడలు యింట్లో తలుపుల చప్పుడు...అన్నీ సర్దుకుంటోంది. రమణయ్యగారు భార్యతో సహా యింట్లోకి పోయారు.

మరొకసు నేను చేయవలసిన పనిని గురించి ఆలోచిస్తూ కూర్చుంటున్నా. దోమలు సద్ద కర్ణాటకసంగీతం పాడుతున్నాయి. నిద్రపోదామా అనుకున్నాగాని అసలే లేదు. పైగా దోమల సంగీతం...ఎక్కడా నిద్ర నన్ను ఆశ్రయించేట్టులేదు.

పిల్లు అంతా నిశ్శబ్దంగా ఉంది. మళ్లీ ఆపిల్లి "మ్యావ్" అంది. ఇంటి సావిట్లోనుంచి నెమ్మదిగా మాట్లాడుతూన్నమాటలు వినిపిస్తున్నాయి.

"మళ్లీ అది మధ్యాహ్నం మీకోసం వచ్చింది." అంటోంది ఆడకంఠం.

"ఎవరూ..."అంటున్నాడు ఆయన.

"పాపి...జానమ్మకి నెండి కడియాలు యిస్తానన్నారుటగా..."

"ఛా, నీకేం మతిపోలేదు గదా."

"మీకా, నాకా?...ఏళ్లొచ్చాయి నిన్న లేకపోతే సరి..."

"చుయ్యి, నోరు...పక్కలు బిరగతన్నేను."

"అంకంటె యింకా చేసేదేముంది. ఐనాలేదని ఆ అబద్ధాలు...ఎందుకు? పుట్టిన బుద్ధి పుడకలతోగానిపోదు. తమంత కొడుకు...ఓ ఏడాదిపోతే మన నడ్డికూడా ఎస్తుకుంటారు. ఇప్పటికైనా ఆవెకిలిచేష్టలు మానెయ్యండి." అంటోంది ఆవిడ.

"పెద్దవ అనుమానాలు నువ్వూ...వట్టి గాడిదలా తయారయ్యావు. అనవసరంగా పాపం...ఆ జానమ్మని ఎందుకు వీధిలోకి లాగటం...మాంచియిల్లాలు... ఇదివరకు తిరిగానన్నట్లో పోయిన పాతి పోట్లాట...మనిద్దరికీ జరిగింతర్వాత మానేశాగా" ఆయన ఎవరన్నా వింటారనే భయంతో నెమ్మదిగా అంటున్నాడు.

ఆబడుపస్వరం కోపంతో, ఓ మెట్టు పైకి ఎక్కింది. "తెలియకపోతే, ఇంకా ఎన్నయినా చెపుతారు. మొన్న సాయంకాలం ఆబాదం కెట్టు క్రింద, బానమ్మతో... ఏమిటారహస్యాలు, గసగసలు...అబ్బెయ్ విరగబడి నవ్వటమా...ఐనా తిప్పుకుంటూ...దాని మొగ మీదనా, ఆ మీద బడటం—కావలించుకోటం... ఛీ, సిగ్గు లేని ముండకు.....

మీకెలా బుద్ధిలేకపోయింది ఇంతనుంది పిల్లల్ని కని...ప్రపంచాని కల్లా జెరపనక్కరలా..."

ఇంకా అనబోతోంది "ఎన్నిచెప్పినా..."

"ఛడేల్" మని ఓ దెబ్బ పడింది. దాంతో మనిషి చెచ్చిపోయి "చచ్చానోయ్" అంటూ ఒక్క రాగం మొదలెట్టింది. పెద్దకొడుకు కోడలు పరుగెత్తుకొచ్చారు.

పిల్లి "మ్యావ్" మని అటకమీదనుంచి గెంతుగెంతింది.

"నాయనా మీ అమ్మ యీ బాధలు, యికసహ లేనురా...మీ అమ్మకీ, మీకూ యిక బుణం తీరిపోయింది. పోతున్నా... ఆ కృష్ణవేణమ్మలో...కలిసిపోతా..."

చిన్నపిల్లాడులేచి "అమ్మా..." అని ఏడ్చాడు.

"నాయనా" అంటూ ఎస్తుకుంది. పెద్ద కొడుక్కి ఆపిల్లాడ్ని యిచ్చి "నీ తమ్ముళ్ళని యిద్దర్నీ జాగ్రత్తగా పెంచి పెద్ద వాళ్ళని చేసి నెల్లిళ్లు చెయ్యి...తండ్రి ఆశపెట్టుకోకు, ఉన్నా, ఊడినా ఒకటే... ఇక నీకు తల్లి లేనేలేదు" అంది.

"ఊరుకో అమ్మా... రోజూ జరిగే భాగవతమేగా యిది...ఎవరన్నా వింటే సవ్వుతారు కూడా"

కోడలు యిద్దరి వైపూ మిడుకు మిడుకుగా చూస్తోంది. నేనూపోయి ఓ ప్రక్కగా నిలబ్డున్నా.

పిల్లి అక్కడికే వచ్చి ఆవిడ దగ్గరగానే నిలబడింది. ఏడుస్తూ దాన్ని ఎత్తుకుని "బుజీ, వెళ్ళిపోతున్నా" అంది. కోడలితో "రోజూ కాస్తంత అన్నం దీనికి పెట్టుతూ ఉండమ్మా.....దాని తల్లికి చావగా మిగిలింది యిది ఒక్కటే. అది ఎప్పుడో చచ్చిపోయింది. అప్పటి నుంచీ పెంచా....."

ఒక్క సారిగా మళ్లీ ఏడ్చింది" ఇప్పుడు...నా వంతు వచ్చింది."

"ఏమిటత్తా ఆమాటలు" అంది కోడలు.

ఆవిడ రోడ్డుమీదకి దారితీసింది. పక్కయిళ్ల వాళ్లంతా సమ్మాలలో నిలబడి చూస్తున్నారు.

"అమ్మా...నామాటవిను" పెద్దకొడుకు.

"సుయ్యరా, ...నెగవ్వా...నోరు, అంత ప్రేమ ఉండి నామాటకి ఎదురుచెపితే నవ్వూ పోం..."రమణయ్యగారు గొంతుకచించుకుంటూ అరిచాడు.

తల్లి విండి. ఆదూరాన్నుంచే "పద్దు బాబూ మీనాన్నతో పోట్లాడకు...ఆయన మాటలు మనసులో పట్టించుకోకూడా... నేచస్తే అన్నీ తీరిపోతాయి..."

ఇక మాటలు వినపడలా ఆవిడ వెళ్లిపోయింది. కొడుకు దీర్ఘంగా నిట్టూర్చి, వీధితలుపువేసి సడుకున్నాడు. నేనూ అరుగుమీద నామంచంమీద మేనువాల్చా, ఈ విషయాన్ని గురించే ఆలోచిస్తున్నా ...ఆవిడ...

పిల్లి విచారసూచకంగా ఓసారిఏడ్చింది.

"వెధవపిల్లి" అన్నాడు రమణయ్యగారు. అంతా మాటు మణిగింది. నేనూ నిద్రపోయా.

అల్లవారుతూ ఉంది. వీధిగుమ్మాలు కడిగి ముగ్గువేస్తున్న అలికిడి వినబడింది.

కళ్లు తెరచిచూస్తే రమణయ్య గారి భార్యా...

"ఏం, మొద్దునిద్దరే...అన్నాయ్... తెల్లవారినా, లేవకపోతే, ఎట్లా...ఈకాల పుపిల్లలు అంతా యింతేలే"

కోడలివీపద విసుగుకుంటోంది.

నాకూ నవ్వు ఆగిందికాదు...

నవభారతి వార్షికోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 24: నవభారతి సురుకులం (కెనిడెన్సీయల్ స్కూలు) రజత వార్షికోత్సవం చల్లపల్లి రాజాగారి అధ్యక్షతను ఈ 22 న జరిగింది.

మదరాసు రేడియో

మే 1 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 5-30 టి. సారనాయకి. మ॥ 2-10; రా॥ 7-15 సి. హెచ్. వీ మీనాక్షి రావు. మ॥ 2-30; సా॥4-30 ఆర్. ఊనకి. మ॥3-0 డి. నటరాజన్. రా॥ 8-0 వింజమూరి వరదరాజ అయ్యంగారు. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రంగస్థలంనుంచి కార్యక్రమము. సా॥ 7-15 గ్రామీయులకై లుగులో ప్రసారం.

గ్రంథాగారం

విజయనగరం తాలూకా జగ్గాపురం అగ్రహారంలో శ్రీరామ జయంతి గ్రంథాలయం స్థాపించబడింది. తిల్వానీ వారు తాసిల్దారు గారు అధ్యక్షతను ప్రారంభోత్సవం చేశారు.

రాజమండ్రి, ఏప్రిల్ 24: గ్రామసేవా సంఘవార్షికోత్సవ సందర్భంలో పుష్పప్రదర్శనం ఏర్పాటుచేయబడింది. ఈ 21 న చిట్టూరి బాబాజీగారి అధ్యక్షతను ప్రారంభించి. పుష్పప్రదర్శనంలో పాల్గొన్న పుష్పుల యజమానులకు గా 200 అందు బహుమతులుగా ఇచ్చారు. కూర్పు గోదావరిజిల్లా గోసేవసంఘం స్థాపించబడింది.

బి. ఎస్. బాలాజీ దాసుగారిని అధ్యక్షులుగాను, పెదిరెడ్ల సుబ్బయ్యలుగారిని కార్యదర్శిగాను కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది.

అంతటా ఏజెంట్లు కావలెను.

హంస పౌడర్ హోలియల్, ఫేస్‌పౌడరు, ట్రిలియంటైన్ వాడండి.

SREE VENKATESH TRADING AGENCIES,
247, China Bazar Road, G. T., Madras.



రొమ్ము బాధలను తొలగింపుడు

పెప్పు బోటియందుండుకొనిన గొంతరకు దగ్గు శమనము కలుగజేసి, శ్వాసనాళములను పరిశుభ్రపరచును. పడిసెము, ఇన్ఫ్లుయెంజా రానీయదు.

పెప్పులోని విలువైన సారము ఛిద్రముగా నుండుట వలన, పెప్పుబిళ్లలను గ్లాసుగుడ్డలో ప్యాకింగుచేసి మైనముతో సీలుచేయబడినది. ప్రతి ప్యాకెటిలో ఒకదిరదా సూచ్యియున్నూ. వాడే విధము సులభమైన భాషలో ముద్రించిన సరపత్రములు పుంజబడును.



పెప్పునువాడుడు. నిష్ఫలివారక ఆఘ్రాణగుళికలు.

అమ్మకము

క్రాస్లీ క్రూడాయిలు ఇంజను 32-35 హెచ్. పి టైపు హెచ్. డి. 9. సెల్ఫ్‌స్టార్టింగు, బాగా పనిచేయుచున్నది అమ్మబడును. వివరములకు; ఎ. కృష్ణస్వామి మొదలియార్, నెం. 101. గోవిందప్పనాయకన్ వీధి, ఫ్రాంటౌన్, మదరాసు.

ప్రకటన

నిడుబ్రోలు గ్రామములో శ్రీ భాన

నాలుగుమర్యాదలు చేయుటలో నాస్తికత్వ పాన్నూరు గురుమూర్తి కేవల నామకార్థ దస్తావేజులకలిగి గాకు పాలకుర్తి కృష్ణులు కలిగిన నాబాయిల్లు మిన్నప్పలనును అక్రమలాభము పొందు దురుద్దేశ్యముతో పాన్నూరు వెంకట సుబ్బారావు గురుమూర్తికో లాలూచిఅయి 21-3-1945 నేడున దస్తావేజు పొందవున్నారు. ఇదివరు దస్తావేజు రద్దు నిమిత్తం సివిల్ న్యాయ జరుగవలె పనే వుద్దేశ్యముతో పుంజేగా సదరు వెంకటసుబ్బారావు ఇష్టాని తాకట్టునగయిగా అన్యాక్రాంతము చేయవలెనే వుద్దేశ్యముతో ప్రయత్నించుచున్నట్లు నాకు తెలియవచ్చినది. అట్లు ఏ విధమైన అన్యాక్రాంతములు జరిగినను పెల్లనేరవు అనియు, నన్ను బాధింపలాలనియు, యిందుమూలముగా ప్రచురపరచుచున్నది.

పాన్నూరు వెంకటహనుమంతరావు,
27-4-1945. పాన్నూరు.

నోటీసు

తూర్పుగోదావరిజిల్లాబోర్డుయాజ

మాన్యులు పున్న రాజానగరం పత్తం తాలూకు త్యాజంపూడి కురుపూరుగ్రామములో పున్నటువంటిన్ని 21-1-1941 సం॥ కూర్పుగోదావరిజిల్లా గెజెట్టులో భూమి యొక్క తప్పిత్తుమనకులు ప్రచురపరుపబడి పట్టిన్నీ 1354 ఫసలీవరకు వూలపల్లి కాపరస్తుకు మాన్యుకొండ బుచ్చిరెడ్డి లీజులోవుంది క్యౌన్సిలు కాబడినటువంటిన్నీ యి 68-77 శెంట్లు భూమి సదరు జిల్లా గెజెట్టులో ప్రచురపరపబడిన పరకులకు లోబడి 1355 ఫసలీకి సదరుభూమి సాసుబడినిమిత్తం 12-5-45 తేదీ మధ్యాహ్నం 3 గం॥లకు త్యాజంపూడిగ్రామములో పిఠాపురం లోకల్ ఫండు ఆఫీసెంటు ఇంజనీయరుచే వేలం వేయబడునని యిందు యాలుగా తెలియచేయడమైనది.

(సం.) బి.బి. సర్వారాయుడు,
క్రెడిటింటు, డిస్ట్రిక్టుబోర్డు కూ॥ గో॥
కాకినాడ,

మోటారు డీలర్లకు

మా రుయికోనిజ్ (Ruiconiz) - శ్రేష్ఠమైన మోటార్ కార్ పాలిషు యుద్ధానంతరము గూడ బాగా అమ్ముడు పోగలదు - దక్షిణయండియాలో వ్యాప్తిపరచి అమ్ముటకుగాను, మోటారు డీలర్లు మాతో సంప్రదించగోరెదము. డీలర్లకు మంచి ఆర్థనీయమైన షరతులు యివ్వబడును. అమ్మకము హెచ్చుటకు బాహుళ్యమైన ప్రకటనలు లేదితర యేర్పాటులు చేయబడును. దేశములో ఇతరభాగములందు రుయికోనిజ్ (Ruiconiz) యిదివరకే మంచి పేరు సంపాదించినది.

RUIYA CHEMICAL INDUSTRIES,
Khara Kuva, Choksi Chambers, BOMBAY 2.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

స్థాపితము: 1923.

హెడ్డాఫీసు:—మచిలీపట్టణము. మద్రాసు బ్రాంచి:—378, యెస్ప్లనేడు.

ఇతర బ్రాంచీలు:

బెజవాడ, కాకినాడ, ఏలూరు, గుంటూరు, నెల్లూరు, రాజమండ్రి, తెనాలి, విజయనగరము, అనకాపల్లి, బ్రాడీపేట (గుంటూరు), చీరాల, మచ్చిలీపట్టణము, గవర్నరుపేట (బెజవాడ), గుడివాడ, నర్సరావుపేట, ఒంగోలు, సామర్లకోట.

31-3-45 తేదీ నాటి ఆదాయ వ్యయముల పట్టిక.

మూలధనము - అప్పులు		ఆస్తులు	
వసూలైన మూలధనము	రు. 10,63,900	చేతిలోనున్న రొకడు	రు. 11,16,468
డిపాజిట్లు	1,21,32,688	బ్యాంకర్లవద్ద రొకడు	12,42,080
సెక్యూరిటీలపైన బ్యాంకుల నుండి ఓవర్‌డ్రాఫ్టులు (యూజెన్స్ కాంట్రా)	24,41,665	ప్రభుత్వ సెక్యూరిటీలపై పెట్టుబడి	40,98,131
బిల్లరేటు	9,32,667	బదుప్పు, ఓవర్‌డ్రాఫ్టులు, కాలపరిమితి	90,01,564
వసూలుకు వచ్చిన బిల్లులు	17,45,415	కానలిచిన డిస్కౌంటు చేయబడిన బిల్లులు	11,47,931
లాభనష్టములు రాత	38,066	ఆఫీసు ఉపకరణములు, స్టేషనరీ వగైరా	52,812
		వసూలుకు బిల్లులు (మీదట చూపబడిన ప్రకారం)	17,45,415
	1,84,04,401		1,84,04,401

విశాఖపట్టణము, చిలి (కొవ్వుగోదావరి.) రామారావుపేట (కాకినాడ) పాలకొల్లు (పశ్చిమ గోదావరి.) చినకొండ (గుంటూరు జి॥) లో